ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్
- అధికారులకు శిక్షణ

మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్

మహబూబాబాద్, ఏప్రిల్ 2 : ఎన్నికల నిర్వహణలో అధికారులది కీలకపాత్ర అని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం డీవోసీలోని కలెక్టర్ ప్రధాన కార్యాలయంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై మాస్టర్ ట్రైనర్లతో కలిసి 2 వ రోజు శిక్షణ ఇచ్చారు. పీపీటీ ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు. ఓటింగ్ కార్యక్రమ ప్రారంభంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి, మాక్ పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ అధికారులు ఫామ్-22ను తప్పులు లేకుండా సరిచూసుకోవాలన్నారు. అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలుంటే మరోసారి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఎం డేవిడ్, మాస్టర్ ట్రైనర్లు రాము, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి

దంతాలపల్లి, ఏప్రిల్ 2 : మండలంలోని వాల్యా తండా శివారు కొత్తతండా, గున్నెపల్లి శివారు పాండ్యా తండాల్లోని గుడుంబా స్థావరాలపై మంగళవారం పోలీసులు దాడులు చేశారు. 18 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి విక్రయదారులు వెంకన్న, రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ కవిత

బాధిత కుటుంబానికి ఎంపీ కవిత పరామర్శ

డోర్నకల్, ఏప్రిల్ 2: డోర్నకల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లం అనీల్ తల్లి మల్లం రాధిక (78) సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట కౌన్సిలర్ పోటు జనార్దన్ , నాయకులు కాలా యశోధర్‌జైన్, కొత్త వీరన్న, చంటి పాల్గొన్నారు. అలాగే డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్ అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాదా శ్రీనివాస్, కాలా సుశీల్ కుమార్‌జైన్, భద్రు పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

ప్రధానోపాధ్యాయుడు మహంకాళి బుచ్చయ్య

తొర్రూరు, ఏప్రిల్ 2 : ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని హెచ్ఎం మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండలంలోని చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో మంగళవారం మోడల్ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకూబ్ అలీ, తనూజ, పద్మావతి, కరుణాకర్‌రెడ్డి, రవీందర్, మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

నిత్యావసర వస్తువుల పంపిణీ

కేసముద్రం, ఏప్రిల్ 2 : మండలంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన దేవేందర్, అమర్, అఖిలకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర వస్తువులను అందజేశారు. తల్లిదండ్రులను కోల్పోయి టెంట్ కింద ఉంటున్న పిల్లలకు నిత్యావసర వస్తువులతోపాటు దుప్పట్లు, దోమ తెరలు, టార్పాలిన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వరప్రసాద్, మాదవపెద్ది వెంకట్‌రెడ్డి, రావుల రవిచందర్‌రెడ్డి, గొర్రె వెంకన్న పాల్గొన్నారు.

మామిడి తోటల పరిశీలన

కురవి, ఏప్రిల్ 2: మండలంలోని మామిడి తోటలను ఉద్యానవన శాఖ అధికారి అనిత శ్రీ మంగళవారం పరిశీలించారు. యజమానులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా అనిత శ్రీ మాట్లాడుతూ... మామిడి తోటలు కాయకోతకు 40 రోజుల ముందే నీరు పెట్టడం నిలిపివేయాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మామిడి పూత, కాతలో దిగుబడి తగ్గుతూ వస్తున్నదన్నారు. ఈ పరిస్థితిలో మామిడి తోట కత్తిరింపులు జూన్ 15 నుంచి ఆగస్టు 15 వరకు చేసుకోవాలని సూచించారు. నేల బారు, అడ్డ దిడ్డం, గొడుగు, పీల కొమ్మలు తీసివేయడం వల్ల అధిక సూర్యరశ్మి తగిలి మంచి కాత వస్తుందన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఎంపీడీవో బాలరాజు, డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి

సమావేశంలో మాట్లాడుతున్న డీటీ తరంగిణి

నెల్లికుదురు, ఏప్రిల్ 2 : వేసవిలో ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో బాలరాజు, డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం మండల వైద్యాధికారి వంశీకృష్ణ అధ్యక్షతన టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలో బయట తిరగవద్దని, అత్యవసరమైతే తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని సూచించారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కే క్రాంతి కిరణ్, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, రవి, సహీనా సుల్తానా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

దర్జాగా ఇసుక దందా

- పాలేరు వాగులో జోరుగా వ్యాపారం
- చాకచక్యంగా తప్పించుకుంటున్న ఇసుక మాఫియా
- పట్టించుకోని అధికారులు

పోచారం-గొట్టిపర్తి శివారు మామిడితోటలో డంపు చేసిన ఇసుక

కొరిపెల్లిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

పెద్దవంగర, ఏప్రిల్ 2 : పెద్దవంగర మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతున్నది. అడ్డు చెప్పేవారు లేకపోవడంతో పాటు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఇసుక మాఫియా బరితెగించింది. ట్రాక్టర్ల కొద్ది ఇసుకను అక్రమంగా తరిలిస్తూ సొమ్ము చేసుకుంటున్నది. పాలేరు వాగు సూర్యాపేట జిల్లాలోని గొట్టిపర్తి, మామిడాల, తుంగతుర్తి, తిరుమలగిరి, మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని బొమ్మకల్లు, వడ్డెకొత్తపల్లి, పోచారం, కొరిపెల్లి గ్రామాల సరిహద్దుల్లో పారుతున్నది. అయితే వాగులో కొన్నేళ్లు నీళ్లు పుష్కలంగా ఉండడంతో ఇసుక అక్రమ వ్యాపారం పెద్దగా జరగలేదు. కానీ, ప్రస్తుతం వాగులో చుక్క నీరు లేకపోవడంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఇసుకదందాను అడ్డుకునేందుకు కొందరు అధికారులు వాగులో ట్రెంచ్‌లో ఏర్పాటు చేసినా, అక్రమార్కులు వాటిని పూడ్చి మళ్లీ వ్యాపారం సాగిస్తున్నారు. ఓ వైపు సూర్యాపేట, మరోవైపు మహబూబాబాద్, జనగామ జిల్లాల సరిహద్దులుండడం ఇసుక వ్యాపారులకు కలిసి వస్తున్నది. అధికారులకు చిక్కకుండా చాకచక్యంగా అక్రమ వ్యాపారం చేస్తున్నారు. మండల సరిహద్దునే ఉన్నా.. పాలేరు వాగుకు హద్దున ఉన్న పోచారం, వడ్డెకొత్తపల్లి, కొరిపల్లి గ్రామాలు ఉండగా మరో వైపు సూర్యాపేట జిల్లా మామిడాల, గొట్టిపర్తి గ్రామాలున్నాయి. పెద్దవంగర మండల కేంద్రానికి పోచారం, వడ్డెకొత్తపల్లి గ్రామాలు ఆరు కిలోమీటర్ల దూరం ఉండగా, అధికారులు వచ్చే సరికే ఇసుక మాఫియా మండలం దాటేస్తున్నది. అలాగే సూర్యాపేట జిల్లాలోని గొట్టిపర్తి, తుంగతుర్తి మండల కేంద్రానికి 8 కిలోమీటర్లు, తిరుమలగిరి మండల కేంద్రానికి మామిడాల 12 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అక్కడ నుంచి అధికారులు వచ్చేలోపే ఇసుక మాఫియా చాకచక్యంగా మహబూబాబాద్ జిల్లా సరిహద్దు దాటడంతో అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో కూడా ఇసుక డంపులు ఉన్నట్లు సమాచారం. అధికారుల భయం లేకపోవడంతో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. చర్యలు తీసుకోవాలని వాగు సమీప గ్రామస్తులు కోరుతున్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : ప్రత్యేక పరిస్థితులు గల ఉపాధ్యాయులకు లోక్‌సభ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌కు పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గర్భిణులు, బాలింతలు, అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు విధుల్లో మినహాయింపు ఇవ్వాలని కోరారు. సతీశ్‌రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, హల్యా నాయక్, రాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి కూలి బావిలో కూరుకుపోయిన రైతులు

స్వల్ప గాయాలతో బయటకు

మట్టిలో కూరుకుపోయిన రైతులు

కేసముద్రం, ఏప్రిల్ 2 : కొత్త బావి తవ్వే క్రమంలో పైనుంచి మట్టి కూలి ఇద్దరు రైతులు మట్టిలో ఇరుక్కుపోయారు. తోటి రైతుల సహాయంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన కేసముద్రం మండలంలోని గాంధీపురం గ్రామ శివారులో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన పోతకం సుధాకర్ అనే రైతు గాంధీపురం శివారులోని తన వ్యవసాయ భూమిలో ఎక్స్‌కవేటర్ సాయంతో బావి తవ్విస్తున్నాడు. సుమారు 20 ఫీట్ల మేర లోతు తీసిన తర్వాత బండ వచ్చే అవకాశమున్నదని ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ చెప్పాడు. ఈ మేరకు బావి లోపల పరిశీలించేందుకు పెద్దమోరితండాకు చెందిన మరో రైతు నరేశ్‌తో కలిసి సుధాకర్ లోపలికి దిగారు. ఈ క్రమంలో పైనుంచి భూమి(దరి) కూలి లోపల ఉన్న సుధాకర్, నరేశ్‌పై పడింది. సుధాకర్ ఛాతీ వరకు మట్టి పడగా, నరేశ్‌కు నడుం వరకు మట్టి పడింది. అదే సమయంలో పక్కనే ఉన్న కొంతమంది రైతులు వచ్చి వారిద్దరిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. మట్టిని తొలగించేందుకు చాలా కష్టపడ్డారు. పైనుంచి మట్టి పడే అవకాశం ఉండడంతో ఇరుక్కపోయిన సుధాకర్, నరేశ్ బిక్కు బిక్కుమంటూ ఉండిపోయారు. ఆ తర్వాత తోటి రైతుల సాయంతో బయటకు వచ్చిన సుధాకర్, నరేశ్‌కు గాయాలు కాగా, చికిత్స కోసం మహబూబాబాద్ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై వంశీధర్ పరిశీలించారు. ఎక్స్‌కవేటర్ సహాయంతో లోతు ఎక్కువగా తీసి వెడల్పు తీయకపోవడం వల్లే ఇలా జరిగిందని రైతులు చర్చించుకుంటున్నారు.

'జన వికాస' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

చిన్నగూడూరు, ఏప్రిల్ 2 : మండలంలోని ఉగ్గంపల్లిలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎంపీటీసీ ఉదయమ్మ, మాజీ సర్పంచ్ పూలమ్మ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. గాలి ఆశకుమారి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస మండల కోఆర్డినేటర్ ఉపేంద్ర, సభ్యులు జీ ఉపేంద్ర, నాయకులు కొమిరెల్లి, జీపీ కార్యదర్శి సోమన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.33వేల నగదు అపహరణ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : పట్టణ కేంద్రంలో మంగళవారం ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు చంద్రశేఖర్ కథనం ప్రకారం... పీ చంద్రశేఖర్ పట్టణంలోని పతంజలి కాలనీలో నివాసముంటున్నాడు. సోమవారం మండలంలోని కంబాలపల్లిలో ఉంటున్న తన బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చి చూసే సరిగా బీరువా తలుపులు తీసి ఉన్నాయి. అందులో పరిశీలించగా రూ.33వేల నగదు, అరతులం బంగారం, 10 తులాల వెండి అపహరణకు గురైనట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా భరత్

దంతాలపల్లి, ఏప్రిల్ 2 : బీజేపీ మండల అధ్యక్షుడిగా గుండగాని భరత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా అయన మాట్లాడారు. మండల అధ్యక్షుడితో పాటు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా చీకటి చిన్నమహేశ్‌ను ఎన్నుకున్నట్లు అయన తెలిపారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

నర్సయ్య (ఫైల్)

తొర్రూరు, ఏప్రిల్ 2 : మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. భార్య సుజాత, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జీ నర్సయ్య(43) కొన్ని సంవత్సరాలుగా గొర్రెలు, మేకల వ్యాపారం చేసి అప్పుల పాలై మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్య, పిల్లలతో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన నర్సయ్య గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. భార్యా పిల్లల రోదనతో గ్రామస్తులు కంటతడిపెట్టారు.

క్రేన్ డబ్బా పడి..

రవి (ఫైల్)

నర్సింహులపేట, ఏప్రిల్ 2 : క్రేన్ వైరు తెగి డబ్బా మీదపడి ఒకరు మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీ సతీశ్, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని నర్సింహపురం బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని బయ్య వెంకన్న బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ వైరు తెగిపోవడంతో మట్టితో ఉన్న డబ్బా బావిలో ఉన్న గుగులోత్ రవి(40)పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బానోత్ బిచ్చాకు గాయాలయ్యాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. రవికి భార్య సుమిత్ర, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఉపాధి పనులకు వెళ్తూ మహిళ ..

నర్సింహులపేట : ఉపాధి పనులకు వెళ్తున్న మహిళ గుండెపోటు రావడంతో చికిత్స కోసం తరలిస్తుండగా ఆమె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన లెక్కల సావిత్రమ్మ(60) ఉపాధి పనులకు వెళ్తుండగా మార్గమధ్యంలో కింద పడిపోయింది. గమనించిన తోటి కూలీలు స్థానిక ఆర్ఎంపీ దగ్గర ప్రథమ చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా మృతి చెందింది.

నగదును స్వాధీనం చేసుకుంటున్న ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎల్ వీరన్న

ముల్కలపల్లి చెక్‌పోస్టు వద్ద నగదు సీజ్

డోర్నకల్, ఏప్రిల్ 2: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ముల్కలపల్లి శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద మంగళవారం పోలీస్ సిబ్బంది నగదును స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అర్వపల్లి గ్రామం బిల్యానాయక్ తండాకు చెందిన మాలోత్ సోరన్‌సింగ్ ఖమ్మం నుంచి టాటా ఏస్ వాహనంలో వస్తుండగా ముల్కలపల్లి చెక్ పోస్టు వద్ద తనిఖీ చేశారు. రూ.4.50 లక్షలు నగదును సీజ్ చేశారు. అదేవిధంగా ములుగు జిల్లా జగ్గన్నపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన కావటి రవి ఖమ్మం నుంచి వాహనంలో వస్తుండగా ముల్కలపల్లి చెక్‌పోస్టు వద్ద చేసిన తనిఖీల్లో రూ. 3.50లక్షలు పట్టుబడ్డాయి. నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎల్ వీరన్న, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్ అనిల్ కుమార్, విద్యాసాగర్ పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

బహుజన ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : బహుజనుల ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న అని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రసేనా గౌడ్, సమ్మయ్య, వెంకన్న, వీరభద్రం, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న

తొర్రూరు : బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవన్ వద్ద ఆయన విగ్రహానికి గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్, గోపా నాయకులు పెదగాని సోమయ్యగౌడ్, శామకూరి ఐలయ్యగౌడ్‌లతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు పెరుమాళ్ల రమేశ్, కోటగిరి కుమార్, చీకటి శ్రీనివాస్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ మాదిగ, పంపాల రాము, నిమ్మల శేఖర్, చీకటి రమేశ్, తాళ్లపల్లి భిక్షం, గట్టు కమలాకర్, రావుల సదానందం, గట్టు ప్రభాకర్, రావుల యాదగిరి, కప్పల సోమయ్య, జలగం రామ్మూర్తి, మాచర్ల వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్ : సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు తొర్రూరులో..

నేస్తం దూరమై..గుండె భారమై..

కేసముద్రం ఏప్రిల్ 2 : కోతి చేష్టలు కొందరికి నవ్వు తెప్పించినా.. కొందరికి కోపం తెప్పిస్తాయి.. ఇక్కడ మాత్రం చూపరుల కంట తడిపెట్టించాయి.. ఎక్కడి నుంచి వచ్చిందో కోతుల గుంపు ఒకదాని నొకటి కరుచుకుంటూ అటుఇటు దుంకుతూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. చెట్టు పైనుంచి దూకబోయి ఓ వానరం విద్యుత్ స్తంభంపై పడి షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయింది. ఇంతసేపు తనతో ఆటలాడి కరెంట్ తీగలపై విగతజీవిగా మారిన తన నేస్తాన్ని చూసి తోటి జీవి విలవిల్లాడిపోయింది. స్తంభం వద్దే దీనంగా కూర్చొని మూగగా రోదించింది. కేసముద్రం మండలం కేంద్రంలోని ఓ రైస్ మిల్లు సమీపంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన చూసి స్థానికుల కండ్లు చెమర్చాయి. అటవీ అధికారులు కోతులను గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతాలకు తరలించి వాటిని సంరక్షించాలని స్థానికులు కోరారు.

పోలీసులకు అవార్డు అందిస్తున్న ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

మహబూబాబాద్, ఏప్రిల్ 2 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అధికారులు సూచించాల్సిన అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోజు రోజుకు రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్రస్థాయిలో పని చేస్తుందని వివరించారు. తద్వారా సైబర్ నేరాల నియంత్రణలో పూర్తిస్థాయిలో పని చేస్తుందన్నారు. సైబర్ వారియర్స్‌కు ఓ మొబైల్ ఫోన్‌తో పాటు సీ6, మరిపెడ 871268035ను సైతం అందించారు. సైబర్ నేరాలను ఎక్కడికక్కడ కట్టడి చేసి ప్రజలకు భరోసా కల్పించాలని ఎస్పీ సూచించారు. కొత్తగూడ 8712658034, కేసముద్రం 871268035, కురవి 871268037, మరిపెడ 871268037, గార్ల 871268038, దంతాలపల్లి 871268039, డోర్నకల్ 871268041, సీరోల్ 871268042, గూడూరు 871268043, నర్సింహులపేట 871268044, మహబూబాబాద్ రూరల్, దంతాలపల్లి 871268045, నెల్లికుదురు 871268046, చిన్నగూడూరు 87192658046, తొర్రూరు 871268048, బయ్యారం 871268049, గంగారం, దంతాలపల్లి 871268050, మహబూబాబాద్ టౌన్, దంతాలపల్లి 871268051నంబర్లను కేటాయించినట్లు వివరించారు. అలాగే పోలీస్ అధికారులు, సిబ్బందికి సేవా అవార్డులు అందజేశారు.

ఏఎస్సై, కానిస్టేబుల్‌కు అవార్డులు

గార్ల : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న రవీందర్‌కు జాతీయ ఉత్తమ సేవా పతకం, కానిస్టేబుల్ మంగీలాల్‌కు ఉత్కృష్ట సేవా పతకాలను ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. గార్ల, బయ్యారం సీఐ భూక్యా రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్ రవీందర్, మంగీలాల్‌ను అభినందించారు.

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్

వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

దంతాలపల్లి, ఏప్రిల్ 2 : ఎండ తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుండడం వల్ల వైద్యాధికారులు, సిబ్బంది ప్రజకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్ ఆదేశించారు. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు, సూచనలు అందించాలన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని మంగళవారం అయన సందర్శించారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం 'ఆరోగ్య సూత్రాలు పాటిద్దాం, వడదెబ్బ నుంచి రక్షించుకుందాం' అనే కరపత్రాలను విడుదల చేశారు. డాక్టర్ చైతన్య, సీహెచ్‌వో బాలాజీ, హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పీహెచ్‌సీలో అవగాహన సదస్సు

కురవి, ఏప్రిల్ 2: మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బేటీ బచావో - బేటీ పడావో, మిషన్ శక్తి పథకాలు, లైంగిక వేధింపులు, గృహ హింస, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ మహేశ్వరి సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ విరాజిత, పీడీఎంఓ ఝాన్సీ, సంధ్య, మహ్మద్ షఫీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది అరుణ, సంధ్యారాణి పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

దంతాలపల్లి, ఏప్రిల్ 2 : ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీవో తండ వెంకన్న సూచించారు. మంగళవారం మండలంలోని కుమ్మరికుంట్ల, వేములపల్లి, రేపోణి, దాట్ల, పెద్దముప్పారం, దంతాలపల్లి, ఆగపేట గ్రామాల్లో నర్సింహులపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్ధతు ధ